# గాంధీ క్లాసు

* రచన : శ్రీ చిట్టా రెడ్డి *



ఒక్క కుదుపుతో రైలు ఆగింది. అది జంక్షన్. కనుక ప్రయాణికులు తీరుబాటుగా ఒక్కొక్కరే దిగిపోయారు.

'మన్మథ' మెల్లిగా లేచి వళ్లు విరుచుకొని బాత్ రూములోకి వెళ్ళి నీటితో వళ్ళంతా తడుపుకొని బట్టలు మార్చుకొన్నారు. అంతలో భోజనం వచ్చింది. పూర్తి చేసుకొని అతని క్యాబికలొకి తాళంవేసి ప్లాట్‌ఫారం మీదకు వచ్చాడు. "టునిటి కాస్సేపు తిరుగుదామని తలచారు.

రైలుపెట్టెలోని ఆడువారు 'మన్మథ' వైపు నిర్భయంగ సూటిగ చూస్తున్నారు. ఒక్కొక్కరిచూపులో ఒక్కొక్క భావం గోచరించింది. కొందరి చూపులు మరీ యిబ్బందిగావున్నా వాటన్నిటికీ తీతువైన నాడే తను ఈలోకంలో జీవించగలడు, యనే సత్యాన్ని ఏదాడో గ్రహించాడు మన్మథ.

ప్లాట్‌ఫారమ్ ప్రయాణికులకంటే ఆడుకొనేపిల్లలతో నిండిపోయింది. ఎవ్వరేది కొన్నా వారిదగ్గరకు యిద్దరు, ముగ్గురు పిల్లలు ప్రత్యక్షం. చాకొకాలరు నోటిలో వుంచుకొని చెయ్యి ఎంత పొడవుందో అంత చాపుతున్నారు. కొందరు వారిని చూడనట్లే ఆరగిస్తున్నారు. కొందరు వురిమిచూసి చీదరించుకొంటున్నారు. మరికొందరు, 'ఫోరా! వెధవా! లేదా! పోలీసుల కప్పగిస్తా'నని బెదిరిస్తున్నారు.

ఒక మహానుభావుడు చుట్టూచేరి చెయ్యి చాపే పిల్లలను చూసి తినే నిండు విస్తరిక్రిందికి గిరవాటు వేశాడు. వుల్లిస్తరాకులకొరకు కొట్లాడుకొనె శునకాల్లా ఆ విస్తరి కొరకు కొట్లాడుకొంటున్నారు పిల్లలు. అంతలో ఓ పెద్ద కుర్రాడు వచ్చి దాన్ని కాస్త హస్తగతం చేసుకొని, లైటు స్తంభాని దగ్గరకు వెళ్ళి కూర్చున్నాడు. చెవులు లేని కుక్కొకటి అతనిచేతిలోని విస్తరినతి నాజుగ్గా, చాకచక్యంగా లాక్కొంది. దానికి మరికొన్ని కుక్కలు పోటీకివచ్చాయి. వాటిని చూసి ముక్కంతా పైకెత్తి పళ్ళు బయటికిపెట్టి 'గుర్' మంది చెవులులేని కుక్క. అంతకంటే గడుసు కుర్రాడు కుక్కలమధ్య విస్తరాకెత్తుకొని పరుగు తీశాడు.

అలాంటి దృశ్యాలు చూసిన పెట్టెల్లోని ఆసాములు, దేశంలోని ఆహార కొరతనుంచి పాపం పెరిగినట్లు పెరిగిపోతున్న జనాభా గురించి చర్చించుకోసాగారు.

'మన్మథ' మనస్సు వికలమైనా లోలోన విరాగిలా నవ్వుకొన్నాడు. అక్కడనుండి తప్పుకొని ఒక ప్రక్కగా నడుచుకొంటూ వెళ్ళారు. 'ఏమిటో! ఈ సృష్టి వైపరీత్యం!' అని తలుస్తున్న మన్మథకు వెకిలి నవ్వులు వినవచ్చాయి. తలెత్తిచూశాడు ఆ వైపుకు. రెండుకుక్కలు నాలుకలు వెలుపలికి చాపి చొంగ కారుస్తూ 'సృష్టిరహస్యం' లోని మాధుర్యాన్ననుభవిస్తున్నాయి. లైట్ ఫాంట్ వేసుకొన్న ఓ అబ్బాయి భుజంమీద వేల్లాడుతున్న కెమేరాను తీసి 'క్లిక్' మనిపించాడు.

ఇద్దరు పెద్ద మనుష్యులు అటుగాపోతూ 'అబ్బ! రోజు రోజుకు మనావాళ్ల అడ్మినిస్ట్రేషన్ పాడైపోతుందనుకో' అని అనుకొంటున్నారు.

*Wish You All Our Deepavali Greetings*




కాని మన్మథ 'రోజురోజుకు మానవుడిలోని మానవత్వం ఎంతగ దిగజారి పోతుందో!' అని అనుకొంటూ బయటికి రాబోతున్న నిట్టూర్పును అణచివేశాడు.

గార్డు విజిల్ వెంబడే రైలుకూత వేసిందిరో దల బోతున్నట్లుగ. మన్మథ అనుకోకుండ తన కాళ్ళవైపు చూసుకున్నాడు. తను ఎక్కవలసిన పెట్టె ఆ చివర వుండిపోయింది. ఎదురుగా అట్టే జనంలేని గాంధీ (గారి) క్లాసు పెట్టెలో ఎక్కాడు. పెట్టెలో ఎక్కువ మంది లేకపోయినా సందడిగానే వుంది. ఒక ప్రక్క భార్యాభర్తలు కాబోలు కూర్చుని యున్నారు. చోటువున్నా భార్యపైన భుజం ఆసించాడు భర్త. మొదటి తరగతి పెట్టెలో ఒంటరిగా ప్రయాణం చేసే కంటే: సరదాగా యిక్కడే కూర్చుని రకరకాల మనుష్యులను చూస్తూ కాలం గడపవచ్చు అని తలచాడు 'మన్మథ'

తదుపరి స్టేషన్ బండి ఆగీ ఆగగానే గంపెడుమంది గబగబా పరిగెత్తుకుంటూ వచ్చి ఎక్కారు. దూరప్రయాణికుడొకడు, అలా నడుము వాల్చియున్నాడు. అతను లేచేదాక గొడవచేశారు. వాదోపవాదాలు జరిగి ఆ పడుకొన్నతను లేచేలోపల యింకొక స్టేషను రానేవచ్చింది. ఎక్కిన గుంపు అంతా ఆదరా బాదరా స్టేషన్ బయటికి పరుగెత్తారు, 'సినిమాకి టైం అయింద'నుకొంటూ. లేచి అతను తిట్టుకుంటూ మరల పడుకొన్నాడు.

'మూలమూలకి బస్సులుపడినా, రైలుప్రమాదాలు జరుగుతున్నా ప్రయాణీకుల సంఖ్య ఏమాత్రం తగ్గలేదు. అబ్బ! ఏక జనం ఏం జనం!' అంటున్నాడు ఓ కుటుంబయ్య, అతనూ ఒం ప్రయాణికుడు ఓ పదిమంది పిల్లలకు తండ్రినని మర్చిపోయి.

పై బెర్తు ఖాళీగావుంటే ఎలాగో ఎక్కిపడుకొని కంపార్టుమెంటంతా కలయజూశాడు. మన్మథ. తాళబద్ధమైనధ్వని, రైలుకడుపు జోలపాడినట్లుగా వుండి మగతగా కళ్లుమూసినా, మస్తిష్కం మాత్రం తన జీతానుభవాలను నెమరు వేయసాగింది.

♦ ♦ ♦ ♦

'మన్మథ' యొక్క రూపురేఖలు అతని పేరుకు తగినట్లుగా వుండి, పడతులను ఆకరిస్తూ వుండేనాడు. ఎన్నో ప్రేమ లేఖలు వస్తూవుండేవి. ఆ లేఖలన్నీ మరదలు

'మోహినీ'తో కలిసి చదివి నవ్వుతూ' మోహినీ! మరదలు పిల్ల చిన్నప్పటినుండి నాతో నేస్తం గట్టి, త్వరలో భార్య కాబోతుందని తెలిసినా, ఇంకా 'లౌ లెటర్సు' వస్తూనే వున్నాయి. నా తిరస్కారింపుకు కొందరు నారీ మణులు నాగకన్యల్లా పగబట్టి ప్రతీకారంకొరకు ఎదురు చూస్తూవున్నారు, ఆడువారికి 'అందం' శత్రువని విన్నా కాని మగవాడికి కూడ యింతబాధ వుంటుందని అనుకోలేదు మోహీ!' అంటూ మోహినీ వైపు చూసేడు.

అనుమానంగా మన్మథ వైపుచూస్తూ 'బావా! యూనివర్సిటీ బ్యూటీ 'సవిత'కి నీవంటే ఎంతో యిష్టం. ఆమె యిష్టాన్ని నాముందే వెల్లడించింది. అంత అపురూప సౌందర్యాన్ని వదలి, ఛాయ తక్కువైన మరదలు పిల్లని పట్టుకొని పూగులాడుతావేం బావా!.

ఆమె చుబుకాన్ని పట్టి పైకెత్తి ఆమె కళ్ళల్లోకి చూస్తూ 'ఓ ధవళాక్షీ! ధవళాభిళాంగుడు! ఎవ్వరూ? శివుడు. నీలమేఘఛాయ! ఎవ్వరూ? పార్వతి, తెలిసిందా!' అని కొంటెగకను లెగరవేశాడు.


Symbol of

B.K.C

TRADE MARK

QUALITY BANIANS

Phone: 727 : : Tel :-Beatall.

BATCHULAL KNITTING Co.

P. B. No: 351

TIRUPUR-4.


'మన్మధుడులాంటి......' అతని కన్నుల్లోని కినుకను గాంచి తన మాటను సవరించుకొంటూ, 'సారీ! లాంటి కాదు. మన్మధుడే భర్తగా లభిస్తుంటే......' ఆమె మాటను పూర్తిచేయ నిచ్చేవాడుకాదు మన్మథ.

ఆతర్వాత ఎవ్వరి పాపఫలమో కాని, ఎం.ఏ. ఫైనల్‌లో వుండగా 'ఫుట్ బాల్' మాచేలో క్రిందపడగా కాలు విరిగిపోయింది.

మన్మథ ఇప్పుడు అవిటివాడు. కుంటివాన్ని భర్తగా అంగీకరించలేని మోహిని పేరూకరికి 'అర్ధాంగి' అయిపోయింది.

కాలుతోపాటు మన్మథ మనస్సుకూడ కుంటిదైపోయింది.

మన్మథకున్న డబ్బును భర్తగా అంగీకరించి వచ్చేవాళ్ళు వున్నా, అటువంటివారికంటె ఇంట్లో వున్న 'టామీ', వంటవాడు 'అయ్యర్', ప్రాణసమానుడైన మ్ముడు 'జయ' వున్నారు.' 'చాలు' అని అనుకొన్నాడు.

మనశ్శాంతికోసం ఎక్కడెక్కడికో వెల్లాడు, ఎన్నో ప్రయాణాలు చేశాడు. కాని, అతనికి శాంతి లభింపలేదు. చివరికి భగవధ్యానంలో కూడ మనస్సు నిలుపలేక పోయాడు.

పుస్తక పఠనంతో నిమగ్నమైనా చివరికి బాధే మిగిలేది. పుస్తకాలలో ప్రేమ-సినిమాలలో ప్రేమ-బీచీలలో ప్రేమ-పార్కులలో ప్రేమ-ఎక్కడ చూసినా ప్రేమ! ప్రేమ! మన్మథ మనస్సు బాధగా మూలిగేది. విసిగి యింటిలోనే కూర్చున్నా కొన్నిదృశ్యాలనుంచి కళ్లు తప్పుకోలేక పోయేవి.

మిద్దె వసారాలో గోరువంకల జంటలుచేసే అల్లరి-; చూపు యింటిలోనికి పోనిస్తే, స్తంభంమీద పిచుకల జతచేసే కిచ, కిచలు-చెట్లకొమ్మలమీదనుంచి పరుగులాటలాడే ఉడుతద్వయం చేసే గలాభా...(ముంగ ఉడుతను లెఖ్ఖచెయ్యనట్లు...) మద్దిచెట్టు మొదలులోని పావురాళ్ళ గూడులో; పోతు పావురం ఎప్పుడు పెట్టపావురం గూడులోకి వెళ్ళి, చేసే 'గుర్, గురు-గుర్రూ'ల శబ్దాలు మన్మథకు తెలియకపోదు.

తన గది ముందే వ్రేలాడదీసిన వెదురు గూటిలోని ప్రేమ పక్షుల (Lovebirds) కు దినమంతా ముద్దుపెట్టుకొనే పని తప్ప వేరే పనేలేదు.

వీటన్నిటినుండి తప్పుకొందామని దగ్గరలోనేవున్న చిట్టడివిలోకి వెళ్లాడు ఒకనాడు. కాలిబాట తప్పించి కొండవైపుగా మళ్లాడు. కొంతదూరంలో జంటనాగులు పెనవేసిన త్రాడులా పెనవేసుకొని భూమికి గజమెత్తున లేచివున్నాయి.

శరీరమంతా అలలుగా మెలికలు త్రిప్పుతూ చిన్నగ పడగ ఎత్తి మెడవేసెను.

మెడరాచుకొంటూ, మూతిని దగ్గరగా తెస్తూ పరిసరాలనే మర్చిపోయి ఆడుకొంటున్నాయి. ఏదో ఒక మధురమైన క్షణంలో మత్తుగ క్షణంసేపు భూమిమీదకు అలా ఒరిగిపోయి మరలా లేస్తూ చూపరులకు ఒకే పాము వలె భ్రమింపజేస్తున్నాయి. ఇలాటి దృశ్యాలన్ని వెయ్యికి ఒకరైనా చూసి వుండరేమో! విషసర్పాలలో కూడ ఎంతప్రేమ యిమిడియుండి. వాటి ప్రణయ కలాపములు చూసిన మన్మథ వళ్లు ఝల్లుమంది. 'భగవానుడు ప్రేమ స్వరూపుడు. జగమంతా ప్రేమనింపాడు. ఇంతప్రేమ జగత్తులో తనకు ప్రేమస్వరూపిణి దొరకకపోతుందా!' అని అర్థంలేని అన్వేషణలో బయలుదేరాడు మన్మథ.

ఆ అన్వేషణలో అనేకమైన అనుభవాలు కలిగాయి మన్మథకు.

♦ ♦ ♦ ♦

రజాయి కప్పుకొని నిద్రిస్తున్న 'మన్మథ'ను ఎవ్వరో లేపినట్లు నిద్రలోనుండి మేల్కొన్నాడు. తన వంకే రెప్పవాల్చకుండ రూపూ బోణి చూస్తూవుంది. నిద్ర కళ్ళతో చూస్తున్న మన్మథను చూని చిరునవ్వు విసిరింది. మెల్లిగా మాటలు కలిశాయి, మనథ అవిటివాడని తెలుసుకున్న క్షణంనుంచి లేచి గాంభీర్యం తెచ్చుకొని నవల చదవటంలో మునిగిపోయింది. మరియొక పడతి తక్షణమే కంపార్టుమెంటు మార్చింది. వేరొక యువతి 'ఏమండీ!' అని మాట్లాడుతుండేదల్లా కుంటివాడని తెలియగానే అన్నయ్య వరుస కలిపింది. వింత మనస్తత్వాలని నవ్వు వచ్చేది, కోపం కలిగేది మన్మథకు. ఆలోచనలతో అలిసిపోయిన మెదడుకూడ నిద్రలోకిజారింది........

...తలక్రిందవున్న చెయ్యి తిమ్మిరెక్కింది. 'ఎన్నడూ లేనంత గాఢంగ నిద్రపట్టింది' అనుకొని చేతిని వదలిస్తూ క్రింది వైపుకు దృష్టిసారించాడు. కిటికీకి తల ఆనించి నిద్రపోతూ వుంది ఒక అమ్మాయి. కనిపిస్తున్న చెంప వైపు చూస్తుంటే ఎక్కడో చూచినట్లుంది. ఆమె చెంప తెల్లజాపు పండువలె నిగనిగలాడుతుంది.

అతి సామాన్యమైన దుస్తులు ధరించివుంది ఇంక కొద్దిగ తలవంచాడు. ఆమె కెదురుగా 'టి. సి.' కాజోలు సిగరెట్ కాలుస్తూ రెప్ప వాల్చకుండా ఆమె వైపే చూస్తున్నాడు, అతని కాళ్లు ఆమె కూర్చున్న బెంచిక్రిందుగ జారివున్నాయి. ఆమె అటునుండి యిటు కదిలింది. వున్నట్టుశీడి హీల్సున్న స్లిప్పర్సుతో ఛత్కారంచేస్తూ 'టి. సి.' గారి కాలుపై ఒక్క తన్ను తన్ని; వెనువెంటనే కళ్ళు తెరిచి 'వెరీ సారీ! కుక్క అనుకొన్నాను' అంది. ఆమె ముఖంలో ఒకసాటి మానవున్ని చెప్పుకాలితో తన్నిన బాధగాని, చేసినపనికి బిడియం కాని ఏమాత్రం కానరారాలేదు. నోటమాటరాక కూర్చున్న అతను, చటు

Regd. Trade Mark
DOVETEX
TRADE MARK
No. 162919.

మా హృదయపూర్వకమైన దీపావళి అభినందనలు!

ఫోన్ : 2217 తంతి : "డొటెక్స్"

# డొటెక్స్ కంపెని

(ఉత్పత్తిదారులు, రవాణాదార్లు)

బెడ్ షీట్స్–టవల్స్, ధోవతులు, టర్కీ జక్కాడ్ టవల్సు మొదలైనవి, చేనేత బట్టలు మరియు నూలు వ్యాపారస్థులు.

నెం. 14, మహల్ 2వ వీధి, మధురై (S.I.)

OUR HEARTY DIWALI GREETINGS TO OUR PATRONS AND WELL-WISHERS

**THE ORIENT LITHO PRESS**

**P. B. No. 17.**

SIVAKASI (S. I.)

**A Leading Calendar Manufacturers in India.**

క్కున లేచి, కదులుతున్న రైలునుంచి, వేరొక పెట్టెలోనికి మారిపోయాడు.

‘పీడవదిలనట్లు’, ఫ్రేగగాలి పీలుస్తూ, సర్దుకొని కూర్చున్న ఆమెను చూసి, అనుకోకుండ నవ్వు వచ్చింది మన్మథకు, పైకి నవ్వేశాడు ‘పక పక’ మని. నిద్రతో భారంగావున్న కళ్లను పైకెత్తి మన్మథకేసి చూసింది. కళ్ళు-కళ్ళు కలుసుకొన్నాయి. మన్మథ నయనాలు నవ్వుతూనే వున్నాయి.

‘ఎందుకు నవ్వుతున్నారు?’ ఆమె కళ్ళు ప్రశ్నించాయి

‘నీవు చేసినపనికి!’ అతని కళ్లు జవాబు యిచ్చాయి.

‘అతగాడు చేసిన పనికూడ చూచేవుంటారుగా?’ అన్న విధంగ నయనాచ్ఛాదాన్ని రెపరెప లాడించింది.

కలువ రేకుల్లాంటి కన్నులు, కనురెప్పల భారంతో మత్తుగా వాలిపోయే ఆమెకన్నుల సోయగం మన్మథను ముగ్ధున్ని చేసింది. అందానికి ప్రాముఖ్యత యివ్వని మన్మథ కూడ ఆమెవైపు ఆరాధనగా చూశాడు.

కొన్ని మైళ్ల ప్రయాణంలో వారు కొన్నిసార్లు చూపులు మార్చుకొన్నారు. కుడికాలుమీద ‘నొవ్వ’ కలిగింది మన్మథకు. ఎడమకాలితో నొవ్వపుట్టిన దగ్గర రుద్దబోయాడు. ‘వాట్’ తనకు ఒక కాలులేనిసంగతి స్ఫురించింది. బాధగా వెనక్కి వాయినకళ్ళ కడ్డంగ చెయ్యి వుంచేసుకున్నాడు. అలా ఎంతసేపు వుండిపోయాడో, ఎన్నిచోట్ల రైలు ఆగిందో మన్మథకు గుర్తే లేదు. క్రిందివైపుకు చూశాడు. ఆమె అక్కడ లేదు. రైలు-స్నేహాలు, పరిచయాలు క్షణికం-అశాశ్వితం అని తెలిసినా ఎందుకో గుండె బాధగా కొట్టుకొంది, క్రిందికి దూకి ఆమె అంతక్రితం కూర్చున్న చోటులో కూర్చున్నాడు. తూర్పు తెల్లబడ సాగింది. మన్మథ జీవితంలో మరియొక దినం పుట్టింది. కాస్సేపటికి లావేటరీ తలుపు తెరుచుకొని ఆమె వచ్చింది. ఆమెను చూడగానే అతనిలోని రక్తం పురకలు వేసింది. అరుణోదయానికి ముందు మంచు బిందువులతో తడిసి చిరుగాలికి ఆహ్లాదంగ తలలూపే గులాబీలు గుర్తుకొచ్చాయి ఆమె ముఖ పద్మాన్ని చూస్తుంటే.

తడిగావున్న ఆమె మోమును పైటచెంగుతో తుడుచుకొంది. తన సీటును ఎవ్వరో అతను ఆక్రమించి వుండటం చూసి తలుపు దగ్గరే వుండిపోయింది. మన్మథ గబుక్కున లేచి తన ‘క్రచ్చస్’ కొరకు చూశాడు. తను పెట్టినచోట లేవు. గాభరాగా క్రిందా-పైనా-ప్రక్కలా అంతా కలియచూశాడు ‘ఎవ్వరిని, ఏమని అడుగగలడు?’ ఆమె వైపు చూడలేకపోయాడు. పరుగెత్తే రైలునుంచి క్రిందికి దూకుదామనిపించింది పై బెర్తుకి తల ఆశించాడు. ఎన్నడూ లేనిది తన బ్రతుకుమీద ఏహ్యత కలిగింది. మనస్సు మూగపోయింది.

తలుపు చెంతనున్న ఆమెకు ‘షాక్’ తగిలినట్లైంది అతన్ని చూసి. ‘రాయిలాటి తన మనస్సును క్షణంలో మైనంలా కరిగించి వేసిన తను కుంటివాడా? మొదటి చూపు లోనే అతని వైపుకు లాగి ప్రేమ బీజము తనలో నాటినతను అలెటి వాడా? నిర్ధయగ ‘టి.సి.’ బయటికి పడవేసిన ‘క్రచ్చస్’ అతనికానా? ఇప్పుడెలా! ఎలా!’ అనుకొంటూ ఆమె చోటుకు వచ్చి కూర్చుంది.

అల్య మనస్కుడైన మన్మథ రైలు కుదుపుకు తూలి పడబోయాడు. చటుక్కున ఆమె లేచి మన్మథ చెయ్యి

పట్టుకొని ఆసరాగా నిల్చుంది. మన్మథ సిగ్గుతో, అవమానంతో, అసహాయతగా ఆమెను పూతగా పట్టుకొని తడిసిన కళ్ళతో ఆమె వైపు చూస్తూ........'నేను చాలా దూరం ప్రయాణం చేయవలసి వుంది. నా గమ్యస్థానం నాకే తెలియదు.' అన్నాడు గాద్గికంగా.

'మీ కభ్యంతరం లేకుంటే, మీరు గమ్యసావం, చేరే వరకు మీ వెంట వుండగలను' సిగ్గుగా పల్కినా, ఆమె మాటలు దృఢంగ వున్నాయి. అతని మనస్సు వుప్పొంగింది. ఆమె చేతిసి గట్టిగా నుక్కాడు.

రైలు ఏదో స్టేషన్‌లో ఆగింది. లావేటరీ వైపుగా చూశాడు. అటువైపుగా నడిపించుకొని వెళ్ళింది. ముఖప్రక్షాళనం గావించుకొన్నారు. అతనిని కూర్చుంచేసి, ఆమె సూటు కేసు నుండి టవల్ తీసి యిచ్చింది. అతని ప్రక్కనే ఆమె కూర్చుంది. ఆమె ప్రక్కనే వుంటే ఏనుగంత బలము వచ్చినట్లుంది మన్మథకు. అక్కడికి అమ్మనువచ్చిన కాఫీ తీసుకొని త్రాగారు. ఆమె డబ్బులు యిచ్చింది. కృతజ్ఞతగా ఆమె వైపు చూస్తూ 'నీ పేరు ...' అన్నాడు. 'నా పేరా...శ్రీదేవి' అంటూ కన్నులు క్రిందికి వాల్చబోయి, అతని కన్నుల్లోని వెలుగును చూసి ఆగి పోయింది.

'మరి మీ పేరు?' అంది. 'అతి' సంతోషంతో విప్పారిన అతని కన్నులను అరక్షణం మూసి, పెదవుల చివర నవ్వు మెలి తిరిగి పోతుండగా, రహస్యం చెపుతున్నట్లుగా 'తర్వాత చెపుతాను' అన్నాడు. కళ్లు మూసుకొని. కొన్ని నిముషాలు మౌనంగ గడిచి పోయాయి. అతని మౌనం ఆమెకు బాధ కలిగించి యిలా చెప్పింది. 'నేను గడుపుతున్న జీవితాన్నుంచి పారి పోతున్నాను. నాకు అందరూ వున్నారు, కాని లేనట్లే, నా అందమే నాకు శత్రువై నిలిచింది. ఏదైనా సమాజంలో వెళ్ళి తల దాచుకుందా మనుకొన్నాను, ఒకే సారి నన్స్‌లో కలిసి పోదామని ఒక కాన్వెంటు వెళ్ళాను. కాని, అక్కడా తప్ప లేదు. పాపం! విరాగిణులై, భగవంతునికి అర్పించుకొన్న సిస్టర్స్‌కే తోడేళ్ళలాంటి పురుషులు వారికి ఫోన్‌లుచేసి బాధిస్తూ వుంటారు. ఆ శోధనలనుంచి తప్పుకొనుటకై వారు ఎక్కువగ ప్రార్థనలో గడుపుతుంటారు. అక్కడనుండి తప్పుకొని వస్తున్నా. మిమ్మల్ని చూసి నా అభిప్రాయం మార్చుకొన్నాను. మీరు నన్నెలా స్వీకరించినా మీతోనే వుంటాను. నేను చంచలను కాదు......'



ఎలెన్

ELLEN

మోటార్లు


మరియు

పంపులు



*Manufcctures of:—*

* Single Pnase Motors.
* 3 Phase Motors
* Centrifugal Pumps. and
* Domestic Pumps.
* Domestic Mono Block.




*For Particulars:—*

**ELLEN INDUSTRIES**

**Peelamedu : : Coimbatore-4.**

: బ్రాంచి :

ఎలెన్ ఇండస్ట్రీస్

7-8 177, ఘన్ మండి

సికిందరాబాదు-3 (ఏ. పి.)

'రతీదేవి! నాకింత అదృష్టాన్నిస్తుంటే, కాదనే శక్తి నాకు లేదు కాని...నీతి మాత్రం నేను భరించలేను.'

ఆమె సన్నగ నవ్వి, 'ఎవ్వరికీ లొంగని నా మనస్సు మొదటి చూపుకే మీకు అంకితమైంది. మిమ్మల్ని చూడగానే నాలో ఎలాటి అనుభూతులు కలిగాయో చెప్పాలని వున్నా నాలోని స్త్రీ చెప్పనివ్వటం లేదు...ప్రేమ గుడ్డిదికదూ?' అంది.

'కుంటిదికూడ' అన్నాడు. చటుక్కున అతని నోటిని మూస్తూ 'ఆ భావమే మీలో రాకూడదు' అంది, ఆ చేతిని గట్టిగా ముద్దుడుకోందా మనిపించినా ఎలాగో నిగ్రహించుకొన్నాడు.

మరలా యింకొక జంక్షన్‌లో వచ్చి ఆగింది రైలు. 'ఇక్కడ నుంచి నేరుగా 'పూనా'కి ట్రైన్ వుంది. ముందు అక్కడికి పోదామా! తర్వాత మీరు ఎక్కడికి వెళ్ళాలో అక్కడికి పోవచ్చు......' అంది ఆమె.

'అక్కడ ఎవ్వరు ఉన్నారు...?.'

'అన్యధా భావించకండి: అచట......అక్కడ మీ కాళ్ళకి బూటు వేయించుకోవచ్చు, ఆరు వందలు యిస్తే......'

'.........'

'మీరు సందేహించకండి. నావద్ద ఒక్క వెయ్యి రూపాయిలున్నాయి.' అని తల వంచుకొని చెప్పింది. అతని చూపు నుండి తప్పించుకొంటూ.




కళ్ళల్లోని భావాలు ఆమె చదవగలదని తెలిసి కళ్లు మూసుకొన్నాడు.

'నరునిలో నుండి వచ్చిన నారి, నరునికే అర్థంకాదు. సౌందర్యవతి, కుంటివాడైనతనని బీదవాడిగా ఎంచికూడ ప్రేమించి. తన సర్వస్వమూ ధారపోయటానికి సిద్ధపడింది ఈ స్త్రీ. అందగాడైన, భాగ్యవంతునికి హృదయం యిచ్చి, కుంటివాడైనాక, చిన్నప్పటి నుండి పెనవేసుకొనిపోయిన భాంధవ్యాన్ని నిర్దయగ, క్షణంలో త్రెంచేసింది మోహిని. ఆమె కూడ స్త్రీ. ఏ బంధంలేని తనకు, తనకున్న ఒక వెయ్యి రూపాయలుకూడ ఇవ్వటానికి నిశ్చయించింది రతీదేవి. మోము ఎంత అందమైందో మనస్సు అంతకంటే అందంగా వుంది. తన అన్వేషణ ఫలించింది. తనకూ ప్రేమ స్వరూపిణి దొరికింది......'

ఆమెకు అతని ఆలోచనలు తెలియకిలా అంది 'ఆ డబ్బు అంతా నాదే. నా కష్టార్జితం. నేను బి.ఎ. ప్యాస్ అయ్యాను...'

కళ్లు విప్పిన మన్మథను చూస్తూ 'సందేహిస్తున్నారా నన్ను? నాలో ఏ. పవిత్రతా లేదు' అంది.

ఆమెనే చూస్తూ, 'తను లక్షాధికారినని—తన పేరు 'మన్మథ' అని తెలిస్తే ఆమె ముఖం ఎలా వుంటుందో'నని ఊహిస్తూ నవ్వుకున్నాడు.

వాళ్ల ఏకాంతాన్ని భంగపరుస్తూ బిలబిలమంటూ మూటలు పట్టుకొని జనం త్రోసుకొని ఎక్కుతున్నారు.

కాళ్ళక్రింద వున్న ఆమె సూటుకేసును తీసుకొని పైకి లేస్తూ 'రతీ! రా, పోదాము' అన్నాడు.

మారు పలకక అతనిని నడిపిస్తూ, కంపార్టుమెంటు దిగింది.

ఆమె మీద బరువును తేలికచేస్తూ 'ఇది ఏ క్లాసు కంపార్టుమెంటు?' అన్నాడు.

'థర్డు క్లాసు.'

'కాదు, గాంధీ క్లాసు. నాకు శాంతి దేవతను ప్రసాదించిన క్లాసు.'

అతని మాటలు అర్థంకానట్లు చూస్తూ 'నాకు గాంధీ మిఠాయి తెలుసు' అంది అమాయకంగ.

మన్మథ హాయిగా, తేలికగా నోరంతా విప్పినవ్వుతూ, ఆమె ఆసరాతో ఫస్ట్ క్లాసు కంపార్టుమెంటు వైపుకు నడిచాడు.